# విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

మంగళవారం 08, ఏప్రిల్ -2025 4 పేజీలు


## జాతీయ రెజ్లింగ్ పోటీలకు ఆర్‌యస్ఆర్ విద్యార్థిని ఎంపిక

**విశాలాంధ్ర- బిట్రగుంట :**బోగోలు మండలం కడనూతల రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్న ఎం.బిందుశ్రీ అండర్ 20 రెజ్లింగ్ జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పివిఎన్ రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బిందుశ్రీ ఈనెల 4, 5, 6, తేదీలలోరాజమండ్రిలో జరిగిన అండర్ 20 రాష్ట్రస్థాయి పోటీలలో ప్రథమస్థానంలో నిలిచి బంగారు పథకంతో పాటు ప్రశంసా పత్రాన్ని సాధించిందన్నారు. అలాగేఆంధ్రప్రదేశ్ తరపునఈనెల 19, 20, 21 తేదీలలో రాజస్థాన్ రాష్ట్రంలోని కోటలో జరగబోతున్న జాతీయ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈసందర్భంగా బిందుశ్రీని ప్రిన్సిపల్‌తో పాటు హెచ్అండ్ఎస్‌హెచ్ఓడి డాక్టర్ లక్ష్మీ, ఫిజికల్ డైరెక్టర్ ఏ.కిరణ్ కుమార్,

అధ్యాపకులు తదితరులు అభినందించి శుభాకాంక్షలు తెలుపుతూజరగబోవుజాతీయ పోటీలలోప్రథమస్థానం సాధించాలనిఆశీర్వదించారు.

## రైతులు,కార్మికులు ప్రభుత్వానికి సహకరించాలి

### నెల్లూరు జిల్లా కలెక్టర్ ఆనంద్, కొవ్వూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి విజ్ఞప్తి

**విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు :** కోవూరు చక్కెర కర్మాగారం సమస్య పరిష్కారంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని కోవూరు శాసన సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి చెప్పారు. సోమవారం కలెక్టరేట్ లోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో చక్కెర కర్మాగారం రైతులు, కార్మికులు, షేర్ హెూల్డర్లతో ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి, జిల్లా కలెక్టర్ ఆనంద్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రైతులు, కార్మికులకు చెల్లించాల్సిన బకాయిలు, షుగర్ ఫ్యాక్టరీ భూములను ఏపిఐఐసికి అప్పగించి పరిశ్రమల ఏర్పాటు చేయడం, ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పన మొదల్కైన అంశాలపై ప్రాథమికంగా చర్చించారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే,కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం కోవూరు చక్కెర కర్మాగారం సమస్య పరిష్కారంపై దృష్టి పెట్టిందని, రైతులు, కార్మికులు ఆలోచించి ప్రభుత్వానికి సహకారం అందించాలని కోరారు. కార్మికులకు బకాయిలను చెల్లించేందుకు సీఎం ఆదేశాలిచ్చినట్లు చెప్పారు. కోవూరు షుగర్ ఫ్యాక్టరీకి సంబంధించి సుమారు 124 ఎకరాల భూములను ఎపిఐఐసికి అప్పగించి పరిశ్రమలను ఏర్పాటు చేయడం ద్వారా ప్రత్యక్షంగా 10వేల ఉద్యోగాలు పరోక్షంగా, మరో 30వేల ఉద్యోగాలు మొత్తం సుమారు 40వేల వరకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని వివరించారు. ఈ విషయమై రైతులు, కార్మికులు చర్చించుకుని తమ అభిప్రాయాలను తెలపాలని కోరారు. కార్మికులు తమకు చెల్లించాల్సిన 24కోట్ల బకాయిలను వెంటనే చెల్లించేలా చూడాలని విన్నవించారు.అలాగే తమ సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డికి, కలెక్టర్ల కాన్ఫరెన్సులో ప్రత్యేకంగా సీఎంకు వివరించిన జిల్లా కలెక్టర్ ఆనంద్‌కు కార్మికులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ కోవూరు చక్కెర కర్మాగారం విషయమై ఇటీవల తాను అసెంబ్లీలో ప్రస్తావించి సీఎం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. అలాగే కలెక్టర్ల కాన్ఫరెన్సులో కలెక్టర్ ఈ విషయమై సీఎంకు వివరించగా, సానుకూలంగా స్పందించిన సీఎం కోవూరు షుగర్ ఫ్యాక్టరీ కార్మికులకు బకాయిలు చెల్లించేందుకు ఆదేశాలిచ్చినట్లు చెప్పారు. అలాగే ఎపిఐఐసికి ఫ్యాక్టరీ భూములు అప్పగించి పరిశ్రమలు ఏర్పాటు చేయడం, పెద్దఎత్తున ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించి యువత భవిష్యత్‌కు బంగారు బాటలు వేయాలనేది ప్రభుత్వ లక్ష్యంగా ఆమె వివరించారు. ఈ విషయమై రైతులు, కార్మికులతో ప్రాథమికంగా చర్చించామని, రైతులు, కార్మికులు తెలిపిన అభిప్రాయాల మేరకు మరోసారి సీఎంతో చర్చించి, సీఎం ఆదేశాల మేరకు సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని ఆమె చెప్పారు. చక్కెర ఫ్యాక్టరీ విషయమై అందరికీ మంచి జరగాలన్నదే ప్రభుత్వ లక్ష్యంగా ఆమె చెప్పారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కమిషనర్ షుగర్ కేన్ జాన్ విక్టర్, రైతు సంఘాల నాయకులు శ్రీనివాసులు, పులిగండ్లశ్రీరాములు, సిఐటియు నాయకులు టివివి ప్రసాద్, షుగర్ ఫ్యాక్టరీ కార్మిక సంఘం అధ్యక్షులు నారాయణ, షేర్ హెూల్డర్లు, రైతులు,కార్మికులు పాల్గొన్నారు.

## రామాలయ నిర్మాణం శుభ పరిణామం : ఎమ్మెల్యే సోమిరెడ్డి

**విశాలాంధ్ర-మనుబోలు:** మండలంలోని చెరుకుమూడి గ్రామంలో రామాలయ నిర్మాణం శుభపరినామం అని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తెలిపారు. సీతారాముల శిలా విగ్రహ ప్రతిష్టకు సోమవారం సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. మాజీ సర్పంచ్ మేడికొండ రామానాయుడు, టిడిపి సీనియర్ నాయకులు శ్రీహరి నాయుడు, మాజీ కార్పొరేటర్ దొడ్డపనేని రాజా నాయుడు ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా శ్రీరామ నవమి సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నారు. ఇందులో భాగంగా ఎమ్మెల్యే సోమిరెడ్డికి ఘన స్వాగతం పలికేందుకు ఘనంగా ఏర్పాట్లు చేశారు. బాణాసంచా మేళ తాళాలు గజమాలతో ఎమ్మెల్యే సోమిరెడ్డి ను సత్కరించారు. విగ్రహ ప్రతిష్ట లో పాల్గొన్న సోమిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ సీతారాముల విగ్రహ ప్రతిష్టలో పాల్గొనడం తన అదృష్టం అన్నారు. సుమారు కోటి రూపాయలు పైగా ఖర్చుతో గ్రామంలో విగ్రహ ప్రతిష్ట చేస్తున్న మేడికొండ బ్రదర్స్ కు అభినందనలు తెలిపారు. ఆ సీత రాముల ఆశీస్సులు గ్రామ ప్రజలతోపాటు సర్వేపల్లి నియోజకవర్గ ప్రజలకు ఉండాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నాం అన్నారు. మండల వ్యాప్తంగా నాయకులు కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గాలి రామకృష్ణారెడ్డి, మనిమాల శ్రీనివాసులు రెడ్డి, మాజీ మండల వైస్ ఎంపీపీ మనిమాల భాస్కర్ రెడ్డి, పి రామకృష్ణయ్య, మస్తాన్ నాయుడు, రాయపాటి కిరణ్, దండు చంద్రశేఖర్ రెడ్డి, ముంగర విజయభాస్కర్ రెడ్డి, వెడిచర్ల వెంకటరమణారెడ్డి, వింధోటి భాస్కర్ రెడ్డి, దొడ్డపనేని రామానాయుడు, తిక్కవరపు శ్రీధర్ రెడ్డి, కాకర్ల నారాయణ, శివకుమార్, అమీర్ భాష, పెద్ద ఎత్తున టిడిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న కాలనీలో సిమెంట్, స్టీల్, ఇసుక దుర్వినియోగంపై విచారణ :ఎస్.మల్లి

**విశాలాంధ్ర-కావలి :**కావలి :జగనన్న కాలనీలో సిమెంట్, స్టీల్, ఇసుక దుర్వినియోగంపై న్యాయ విచారణ జరిపించాలని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి పేర్కొన్నారు.దీనిపై సమగ్ర విచారణ జరిపించాలని సోమవారం ఆర్‌డిఓ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి మాట్లాడుతూ జగనన్న పరిపాలనలో చివరి దశలో ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణంలో రూ. 270 కోట్ల సిమెంట్, స్టీల్, ఇసుక, ద్వారా బంద్రాలను ఇంజనీరింగ్ అధికారులు ఎండిఓ కార్యాలయాలలో, ఇతర ప్రాంతాలలో డంపింగ్ పెట్టి కొంత దుర్వినియోగం చేసారని తెలిపారు. సిమెంట్ వేల బస్తాలు తడిచిపోయి అవి వ్యర్థమయ్యాయని తెలిపారు. ఇంజనీరింగ్అధికారులు ఇసుక, స్టీల్ పూర్తిగా ఎత్తుకెళ్ళారని తెలిపారు. కోట్ల రూపాయిలు చేసే స్టీల్ ఒక్కొక్క ఆఫీస్ నుండి 200 టన్నుల దాకా బయట పడవేయడం వలన తుప్పుపట్టి ఎందుకు పనికి రాకుండా పోతున్నాయని తెలిపారు. కావలి డివిజన్‌లో రూ. 100 కోట్ల విలువ చేసే స్టీల్, సిమెంట్, పెన్నా ఇసుక వారి స్వంత భవన నిర్మాణాలకు వినియోగించుకొన్నారని తెలిపారు. మొత్తం ఇంజనీరింగ్ అధికారులు ఉన్నారన్నారు. ఎంత దుర్వినియోగం జరిగింది. ఎంత స్టాక్ వచ్చింది. నాసిరకం ద్వారబంద్రాలు ఇవ్వడం వలన నష్టం జరిగిందన్నారు. స్వంత ఇల్లు లేకుండా పోవడం వలన దళితులు, గిరిజనులు, అట్టడుగు వర్గాల వారు జగనన్న కాలనీ పూర్తికాక పోవడంతో రోడ్డున పడ్డారని తెలిపారు. చంద్రన్న ఇల్లు నమోదు చేయడానికి గతంలో కంప్యూర్‌లో నమోదు అయి ఉండటం వలన కొత్త ఇల్లు నమోదు కావడం లేదని తెలిపారు. ప్రభుత్వం దుర్వినియోగంపై న్యాయ విచారణ చేసి సిమెంట్, ఇసుక, స్టీల్ గల్లంతుపై విచారణ జరిపించాలని, దోషులను శిక్షించాలని, పేదవాడి వస్తువులు కాజేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. పేయిల శ్రీను, డి వెంకటేశ్వర్లు, జెడ్డా వాసు, తిరుపతి, రమణయ్య, పాల్గొన్నారు.

## కుటుంబంలోతల్లి ఆరోగ్యానికి ప్రాధాన్యత నివ్వాలి-డాక్టర్ వసుమతి

**విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:** తల్లి ఆరోగ్యంగా ఉంటేనే ఆ కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందని ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ పసుపులేటి వసుమతి పేర్కొన్నారు. సోమవారం, నెహ్రూ యువ కేంద్ర నెల్లూరు, కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో చైతన్యపురిలోని రిచ్ నర్సింగ్ కాలేజీలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా అవగాహనా ర్యాలీ, సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ పి.వసుమతి మాట్లాడుతూ ఒక కుటుంబంలో తల్లి ఆరోగ్యంకోసం ప్రాధాన్యత ఇవ్వాలని, తల్లి ఆరోగ్యంగా ఉంటేనే ఆకుటుంబం ఆరోగ్యంగా ఉంటుందన్నారు. తల్లి బిడ్డ ఆరోగ్యంఅనేది దేశ భవిష్యత్తు నిర్మాణానికి, మానవజాతి మనుగడకు అత్యవసరమని ఆమె అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం 2025 థీమ్ "ఆరోగ్యకరమైన ప్రారంభం-ఆశాజనక భవిష్యత్తు" ఈ థీమ్ తల్లులు, నవజాత శిశువుల ఆరోగ్యం మనుగడను మెరుగుపరచడంపై దృష్టి పెడుతుందన్నారు ప్రసూతి శిశు మరణాల గురించి అవగాహన పెంచడం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. ప్రస్తుతం మారు తున్న జీవన విధానం, మత్తుపదార్థాల వినియోగం, పని ఒత్తిడి, నిద్రలేమి కారణాలతో రోగాలు చుట్టుముడుతున్నాయని. ప్రధానంగా మెడ, నడుము, మోకాళ్ల సమస్యలు, డయాబెటిక్, థైరాయిడ్, బీపీ, గుండె, కిడ్నీ, కాలేయం, మానసిక సమస్యలతో ఎక్కువమంది ఆస్పత్రులకు వస్తున్నారని ఆమె ఆవేదన చెందారు. ఇందులో ఎక్కువ శాతం మంది జీవనశైలి విధానంవల్లే రోగాలు కొని తెచ్చుకుంటున్నారని, సరైన ఆహార నియామాలు, తగినంత వ్యాయామం చేయడంవల్ల అనారోగ్య సమస్యలు లేకుండా ఆరోగ్యవంతులుగా ఉండవచ్చునన్నారు. అందుకే ప్రతిఏటా ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్య దినోత్సవం జరుపుకొంటారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించి, అవసరమైన సూచనలు, సలహాలు ఇస్తుందన్నారు. శారీరక శ్రమ కలిగినప్పుడే మనిషి

ఆరోగ్యంగా ఉంటాడని, అందుకే శారీరక వ్యాయామం తప్పనిసరన్నారు. జంక్‌ఫుడ్స్,వేపుళ్లు తినడం తగ్గించాలని. ఉప్పు,పంచదారను మితంగా తీసుకోవాలని. పిల్లలకు చిన్నప్పటి నుంచి ఆరోగ్య జీవన విధానాన్ని అలవాటు చేయించాలని అప్పుడే వారు పెద్దయ్యాక కూడా ఎటువంటి రోగాలు లేకుండా జీవించగలుగుతారని నెహ్రూ యువకేంద్ర జిల్లా యూత్ ఆఫీసర్ ఆకుల మహేందర్ రెడ్డిఅన్నారు. ఫైబర్ కలిగిన ఆహారం, తాజా ఆకుకూరలు, పండ్లు, కూరగాయలను ఆహారంలో చేర్చుకోవాలని. మత్తుపదార్థాల జోలికి వెళ్లకుండా, పనిఒత్తిడి తగ్గించుకోవడానికి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కొంతసేపైనా ఆనందంగా గడపడానికి ప్రయత్నించాలన్నారు.ప్రతి ఒక్కరూ యోగా, ధ్యానం చేయడం ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చును, తమ శరీర తత్వానికి అనుగుణంగా ఆహారాన్ని ఎంపిక చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం డాక్టర్ వసుమతిని నర్సింగ్ కాలేజీ సిబ్బంది, పీ.హెచ్.పీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పీ.హెచ్.పీ గౌరవాధ్యక్షులు అనుముల జయప్రకాష్, నర్సింగ్ కాలేజీ కరస్పాండెంట్ దుర్గారెడ్డి, పీ.హెచ్.పీ జిల్లా నాయకులు శాఖవరపు వేణుగోపాల్, గోరంట్ల శేషయ్య, దేవరకొండ శ్రీనివాసులు, ఎన్ వై కే కోఆర్డినేటర్ కవిత పాల్గొన్నారు.

## సోషలిస్టు నేత పాపిరెడ్డి పలువురికి ఆదర్శప్రాయుడు

29

విశాలాంధ్ర-కావలి : సామాజికవేత్త మాలకొండ రెడ్డి రాష్ట్ర సోషలిస్ట్ పార్టీ కన్వీనర్ మోదుగుల పాపిరెడ్డి ఆదివారం మరణించడం సమాజానికి తీరని లోటు అని సామాజికవేత్త మాలకొండ రెడ్డి వారికి సంతాపం వ్యక్తం చేసినారు మోదుగుల పాపిరెడ్డి అలహాబాద్ యూనివర్సిటీలో న్యాయ శాస్త్రాన్ని అభ్యసించి గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం పెద్ద పరిమి గ్రామంలో జన్మించి సోషలిస్టు ఉద్యమంలో చేరి లోక్ నాయక్ జయప్రకాష్ నారాయణ జార్జ్ ఫెర్నాండైజ్ మధు లిమాయి లాంటి వారితో నిరంతరం కలిసి సోషలిస్ట్ సమాజం కోసం నిరంతరం కృషి చేసిన మహనీయుడు అని వారి సేవలను కొని ఆడినారు వారు జీవితాంతం అసమానతలు లేని సమాజం కొరకు పీడనలేని సమాజం కొరకు కృషి చేసి సోషలిస్టు ఉద్యమానికి ఆంధ్ర రాష్ట్రంలో గౌరవాన్ని తెచ్చినారని తెలిపారు ఎమర్జెన్సీలు మోదుగుల పాపిరెడ్డిని జైలుకు పంపడం కూడా జరిగిందని తెలిపినారుమోదుగుల పాపిరెడ్డి ఆంధ్ర రాష్ట్రంలోక్ నాయక్ జయప్రకాశ్ నారాయణ నూరువ జయంతి వేడుకలు జరుగుతున్నప్పుడు వారితో కలిసి ప్రకాశం నెల్లూరు జిల్లాల్లో జయంతి వేడుకల్లో నేను కూడా కలసి పనిచేసిన అని వారు వ్యక్తిత్వాన్ని వారి మేధస్సుని సమాజానికి నిరంతరం అందజేసిన గొప్ప త్యాగశీలని కూనియాడినారు వారిని రాజకీయ పార్టీ లు ఆదర్శంగా తీసుకుని రాజకీయ వ్యవస్థకు విలువ తీసుకురావాలని కోరినారు

## సీతా రాముల కళ్యాణంలో పాల్గొన్న కావలి ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కావలి : కావలి పట్టణంలోని పలు ఆలయాల్లో ఆదివారం జరిగిన సీతారాముల కల్యాణ మహోత్సవం లో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పాల్గొన్నారు. కావలి పట్టణం జనతాపేటలోని రామాలయం, అన్నపూర్ణ క్లాత్ మార్కెట్ లో జరిగిన సీతారాముల కళ్యాణం, సత్యనారాయణ స్వామి గుడిలో జరిగిన కళ్యాణంలో ఆయన పాల్గొన్నారు. ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామి వార్ల ఆశీస్సులు తీసుకున్నారు. రాముని గొప్పతనం గురించి ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు..

## చదువును ఇష్టంగా మలుచుకుంటే అదృష్టం : కావలి ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కావలి : చదువును ఇష్టంగా మలచుకుంటే అదృష్టం వరిస్తుందని జీవితం సుఖమయం అవుతుందని కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి అన్నారు. కావలి పట్టణంలోని విశ్వశాంతి హైస్కూల్ లో శనివారం రాత్రి జరిగిన పాఠశాల 34వ వార్షికోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.. విద్యార్థులు, పాఠశాల యాజమాన్యం ఆయనకు ఘన స్వాగతం పలికారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు తమ కలలను సాకారం చేసుకునే వయసు ఇదని, ఎక్కడ కష్టపడతామో అక్కడ విజయం లభిస్తుందని తెలిపారు. సాధారణ పేద రైతు కుటుంబం నుండి ఎమ్మెల్యేగా కష్టపడి తాను ఎదిగిన విధానాన్ని విద్యార్థులకు వివరించారు.. జీవితంలో కష్టపడనిదే ఏమీ సాధించలేమని, ఆటుపోట్లను, అవమానాలను తట్టుకొని నిలబడ్డప్పుడే విజయం వరిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ డివి రమణయ్య, పాఠశాల సిబ్బంది, స్థానిక వార్డు నాయకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రంధి జీవితం కావలికి అంకితం -ఎమ్మెల్యే దగుమాటి

విశాలాంధ్ర-కావలి : తెలుగుదేశం పార్టీ కావలి పట్టణ మాజీ అధ్యక్షులు, మాజీ మున్సిపల్ చైర్మన్ మాజీ ఏఎంసి చైర్మన్ గ్రంధి యానాది శెట్టి తన జీవితాన్ని కావలికి అంకితం చేశారని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. సోమవారం కావలి పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఆయన మాట్లాడారు. యానా శెట్టి దాదాపు 30 సంవత్సరాల పాటు తన రాజకీయ జీవితాన్ని కావలికి అంకితం చేసి, కావలి పట్టణాన్ని అభివృద్ధి పరచడంలో కీలక పాత్రను పోషించాడని తెలిపారు. పేదవాడిని అక్కున చేర్చుకొని పేద, బడుగు, బలహీన వర్గాల కోసం తన జీవితాన్ని అర్పించిన వ్యక్తి యానాది శెట్టి అని, వారు అకాల మరణం కావలి ప్రజలని, ముఖ్యంగా తెలుగుదేశం పార్టీని దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. కాంశ్య విగ్రహాన్ని తన ట్రస్ట్ ద్వారా సొంత నిధులతో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఏప్రిల్ 8వ తేదీన సాయంత్రం 3.30 గంటలకు రోడ్డు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర కలిసి ఈ కాంశ్య విగ్రహాన్ని ఆవిష్కరించడం జరుగుతుందన్నారు. గ్రంధి అభిమానులు అన్ని పార్టీల్లో ఉన్నారని, అందరికీ సేవ చేసినటువంటి వ్యక్తి కాబట్టి పార్టీలకు అతీతంగా అందరూ కూడా కలిసి రావాలని ఎమ్మెల్యే కోరారు.

## రవిచంద్రకు ఎమ్మెల్సీ మహోన్నతమైన ఘట్టం

### - కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి

విశాలాంధ్ర-కావలి : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్రకు ఎమ్మెల్సీ పదవి వరించడం ఒక మహోన్నతమైన ఘట్టమని, ఈ పదవి రవిచంద్రకి వరించినప్పటికీ ఇది కావలి ప్రజల యొక్క విజయంగా దీన్ని అభివర్ణిస్తున్నామని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. సోమవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రవిచంద్రకు ఒక సముచితమైనటువంటి స్థానాన్ని కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువ నాయకులు లోకేష్ లకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఏప్రిల్ 8వ తేదీ సాయంత్రం 4 గంటలకు సెల్ఫీ పాయింట్ సమక్షంలో వారికి పౌర సన్మానం చేయాలనేటువంటి ఒక సంకల్పానికి మేమందరం కూడా నడుం బిగించడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా కావలి నియోజక వర్గంలోని తెలుగుదేశం, జనసేన, బిజెపి కార్యకర్తలు, నాయకులు, ప్రజలను ఈ సందర్భంగా పేరు పేరున ఆహ్వానిస్తున్నామన్నారు. కావలికి ఎమ్మెల్యేగా అసెంబ్లీలో నేను, ఎమ్మెల్సీగా శాసన మండలిలో రవిచంద్ర కలిసి ఈ కావలి గళాన్ని, కావలి అభివృద్ధి కోసం కృషి చేసేటువంటి రామలక్ష్మణులుగా ఉంటామన్నారు.మనందరం కూడా సన్మానించడం మన బాధ్యత అని ఎమ్మెల్యే తెలిపారు. పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు..

## తేగచర్ల గ్రామ తలారి పోదిలి రామసుబ్బమ్మ అనారోగ్యంతో మృతి

విశాలాంధ్ర- రాపూరు: మండలంలోని తేగచర్ల గ్రామ తలారి పోదిలి రామ సుబ్బమ్మ అనారోగ్యంతో మృతి చెందింది.ఈ విషయం తెలు సుకున్న రాపూరు మండల తాహిసిల్దార్ నరిసింహం,డిటి అశోక్ కుమా ర్,ఆర్ఐ రవి తేజ, విఆర్ఓ వసంత రావు,రెవెన్యూ సిబ్బంది, తేగచర్ల గ్రామ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు ఈగ సాంబ శివా రెడ్డి,తదితర లు వారి కుటుం బసభ్యులను పరామర్శించారు.

## జలదంకి పిహెచ్సిలో డిప్యూటీ డిఎంహెచ్ఓ విచారణ

విశాలాంధ్ర-జలదంకి : జలదంకి ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాలలో సోమవారం డిప్యూటీ డి ఎం హెచ్ ఓ విచారణ చేపట్టారు. ఉదయం 9:30 నుంచి సాయంత్రం 7:00కు పైగా విచారణ జరుగుతోంది. డాక్టర్లపై అభియోగం రావడంతో, ల్యాబ్ టెక్నీషియన్ సయ్యద్ రసూల్ ఫిర్యాదుతో పాటు మండల బిజెపి నేతల ఆరోపణలు తోడు కావడంతో ఈ విచారణ జరిగినట్లు సమాచారం. ఈ విషయంపై వివరణ కోరుదామంటే ప్రెస్‌ను, ప్రజలను కానీ పీహెచ్సీలోనికి రానీయకుండా పోలీసు పహారా మధ్య విచారణ సాగింది

## ట్రాక్టరు ట్రక్కుల చోరీ కేసులో ముద్దాయి అరెస్ట్

విశాలాంధ్ర-బిట్రగుంట: బిట్రగుంటపోలీస్ స్టేషన్‌లో నమోదైన క్రైమ్ నెంబర్:36/2025/యుయస్303(2)బియన్ యస్ కేసులో ముద్దాయి అయిన షేక్ షరీఫ్(42)ను సోమవారం అరెస్టు చేసినట్లు బిట్రగుంట ఎస్సై భోజ్యానాయక్ తెలిపాడు. కావలి డిఎస్పి ఆదేశాల మేరకు,సర్కిల్ ఇన్స్పెక్టర్ పర్యవేక్షణలో బోగోలు మండలం అనంత బొట్లవారి కండ్రికలో అతనిఇంటివద్ద ముద్దాయిని అరెస్టుచేసి,చోరీచేసిన రెండుట్రాక్టర్ ట్రక్కులను, చోరీకి ఉపయోగించిన ట్రాక్టర్ ఇంజనును,స్వాధీనపరచుకొని ముద్దాయిని రిమాండ్ నిమిత్తం కావలికోర్టులో హాజరు పరిచామన్నారు.

## పాఠశాల అభివృద్ధికి దాతలు సహకరించాలి

విశాలాంధ్రనెల్లూరు బ్యూరో : ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చెందా లంటే దాతల సహకారం ఎంతో అవసరమని రిటైర్డ్ ప్రిన్సిపాల్, పాఠశాల పూర్వ విద్యార్థి కొట్టే వెంకటాచార్యులు అన్నారు. సోమ వారం స్థానిక కమిసెట్టి రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కీ.శే. పిడుగు కోనయ్య - కోనమ్మ 1966 సంవత్సరంలో పాఠ శాలలో ఏర్పాటుచేసిన తరగతి గదులు శిథిలావస్థకు చేరడంతో వారిముని మనవళ్లు పిడుగు రాజా,రంగారావు,నాగరాజునాయుడు,అనిల్ కుమార్ లు ప్రధానోపాధ్యాయులు మాధవరావు,ఉపాధ్యాయులు తరగతు గదులు గురించి వివరించడంతో వెంటనే స్పందించిన వారు తరగతి గదులను మరమ్మత్తులు చేయించి విద్యార్థులకు ఉపయోగపడే విధంగా నిర్మాణం చేపట్టడం జరిగింది.తరగతుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమ్మడిశెట్టి మాధవరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వెంకటాచార్యులు మాట్లాడుతూ జంగారెడ్డి పాలెం గ్రామానికి చెందిన తాను ఇదే పాఠశాలలో 6 నుంచి 10వ తరగతి వరకు చదువుకొని ప్రిన్సిపల్‌గా రిటైర్డ్ అయ్యానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ -2 శివకుమార్,మొగిలిచర్ల ప్రధానోపాధ్యాయులు కె. సూర్య ప్రకాశ రావు, పిడుగు కోనయ్య మనవడు పిడుగు ఓబులు,కొట్టే నారాయణ, కొట్టే బాలాజీ రావు,కొట్టే ఓజ్జలయ్య,మాజీ సర్పంచ్ ఉమ్మడిశెట్టి నాగేశ్వరరావు, పాఠశాల కమిటీ చైర్మన్ దగ్గు రవి,ఉపాధ్యాయులు, పిడుగు కోనయ్య కుటుంబ సభ్యులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## డి.బి.ఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలకి ఎంపిక

విశాలాంధ్ర-కావలి :స్థానిక డి.బి.ఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం సింగపూర్ కంపెనీ కి చెందిన ఆధారిత ప్రముఖ ఎ 2000సొల్యూషన్స్ ఉద్యోగ ఎంపిక నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా సి.ఎస్.ఈ భాగానికి చెందిన 50 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొనగా మూడు రౌండ్ల ఎంపిక విధానంలో 5 గురు విద్యార్థులు మూడు రౌండ్లను ఎదుర్కొని 2.52 %శ్రీజూఖ% ప్యాకేజీగా ఉద్యోగాలకు ఎంపిక అవ్వటం పట్ల డి.బి ఎస్.ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ దామిశెట్టి సుధీర్ నాయుడు ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి .వి రావు మాట్లాడుతూ మా కళాశాల నుండి 5 మంది విద్యార్థినిలు చెన్నైకి చెందిన 2000 సొల్యూషన్స్ కంపెనీలో నిర్వహించిన మూడు రౌండ్ల పోటీ పరీక్షలలో పాల్గొని విజేతలుగా నిలిచి ఉద్యోగాలు పొందటం సంతోషించదగిన విషయమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్లేస్మెంట్ ఆఫీసర్ జి.సురేష్ , కళాశాల ఏవో జీ.రమేష్ బాబు గారు, సి.ఎస్.ఈ విభాగ అధిపతి, ఉద్యోగానికి ఎంపికైన విద్యార్థులు పాల్గొన్నారు.

## సాయిబాబా రథోత్సవంలో వేమిరెడ్డి దంపతులు

**విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:** నెల్లూరు నగరంలోని చిల్డ్రన్స్ పార్క్ పక్కనున్న సాయిబాబా స్వామి రథోత్సవంలో నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతులుపాల్గొన్నారు.స్వామివారికి దర్శించుకున్న వేమిరెడ్డి దంపతులు బాబా రథోత్సవం సందర్భంగా ప్రత్యేకంగా అలంకరించిన గంధపు కలశాలను తీసుకొని ఆలయ ప్రాంగణంలో ప్రదిక్షణలు చేశారు.అనంతరంవారు రథోత్సవాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు రెడ్డి,దువ్వూరు కళ్యాణ్ రెడ్డి,కేతంరెడ్డి వినోద్ రెడ్డి,గుడి హరి కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఫైలేరియా వ్యాధి గ్రస్థులకు కిట్లు పంపిణి

**విశాలాంధ్ర-రాపూరు:**మండలంలోని వెపినాపి ప్రాథమిక అరోగ్య కేంద్రానికి ఫైలేరియా వ్యాధిగ్రస్థులకోసం రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధి కారి, జిల్లా మలేరియా అధికారి ద్వారా మొత్తం 135 మంది ఫైలేరియా వ్యాధి గ్రస్థులకు కిట్లు పంపిణీ చేశారు. ఒక్కొక్క పేషెంట్‌కి, ఒక ప్లాస్టిక్ టబ్, టవల్, మగ్, సబ్బు, ఆయింట్మెంట్ సరఫరా చేశారు. సోమవారం వేపినాపి సీనియర్ వైద్యాధికారి డాక్టర్ ప్రమీల రాజకుమారి చేతులమీదుగా కొంత మందికి అందజేశారు. మిగిలిన వారికి మంగళవారం ఆశ కార్యకర్తల సమావేశంలో అందజేస్తామని వైద్యాధికారిణి డాక్టర్ ప్రమీల రాజకుమారి తెలిపారు.

## స్కూల్ వద్ద మద్యం షాపును తొలగించండి

**విశాలాంధ్ర-ముత్తుకూరు :** మండల కేంద్రం లోని వివేకానంద స్కూల్ వద్ద ఉన్న మద్యం శాపం దూరంగా తరలించాలని సనాతన ధర్మం నాయకులు పవన్ కుమార్ సోమవారం గ్రీవెన్స్ సెల్‌లో అధికారులకు వినతి పత్రం అంద జేశారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ఏడవ తరగతి వరకు ఉన్న స్కూలు పక్కనే మద్యం షాప్ ఉండడం ఇబ్బందికరమని ఆయన తెలి పారు. అలాగే మద్యం షాప్‌కు నిరంతరం మద్యం బాబులు వచ్చిపోతూ ఉంటారని అందువల్ల స్కూల్ పిల్లలకు ఇబ్బందికరంగా ఉంటుందన్నారు. తాగిన వారు చేసే అల్లర్ల వల్ల స్కూలు పిల్లలు ఇబ్బంది పడే ప్రమాదం కూడా లేకపోలేదని అందువల్ల తక్షణం మద్యం షాపు మరోచోటి తరలించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ స్వప్న, ఎంపీడీవో నాగమణి, మండల విద్యాశాఖ అధికారి మధుసూదన్, వ్యవసాయ అధికారి జ్యోత్స్న రాణి, హౌసింగ్ ఏఈ .మృత్యుంజయ, ఐసిడిఎస్ సూపర్వైజర్ అమ్మనమ్మలు పాల్గొన్నారు.

## గిరిజనుల కోసం ఆధార్ కేంద్రం ఏర్పాటు

**విశాలాంధ్ర-ముత్తుకూరు :** ఆధార్ కార్డులు లేని, ఆధార్ కార్డులలో ఉన్న తప్పులను సరి చేసేందుకై గిరిజనుల కోసం ప్రత్యేక ఆధార్ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని టిడిపి బ్రహ్మదేవం నాయకులు సతీష్ నాయుడు సోమ వారం బ్రహ్మ దేవంగ్రామ సచివాల యంలోగిరిజనులకు ఆధార్ మెగా క్యాంప్ జరిగింది. బ్రహ్మదేవి, పొట్టెంపాడు, మల్లూరు, దువ్వూరు వారి పాలెం, తాళ్లపూడి గ్రామాల గిరిజన కుటుంబాలు ఈ క్యాంపుకు రావడం జరిగిందని తెలిపారు. గిరిజనుల కోసం సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సహకారంతో ఈ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు ఆయన అలాగేఇప్పటివరకు 70 మందికి ఆధార్ సేవలందినాయి. రేపు కూడా క్యాంప్ జరుగుతుందని ఐటిడిఏ కు చెందిన మస్తాన్ తెలిపారు.ఐటీడీఏ ఆధార్ ఆపరేటర్లు పెంచల తేజ ,పెంచలయ్య, చిట్టిబాబు వివరాలు నమోదు చేశారు. ఏపీ ఐఓ మస్తాన్ క్యాంపును పర్యవేక్షణ చేశారు.

## మా గ్రామాలకు రోడ్డు వేయండి సారూ...

**విశాలాంధ్ర-వలేటివారిపాలెం :** నేషనల్ హైవే వారు హైవే రోడ్ నుండి గ్రామాల్లోకి వెళ్ళే రోడ్లు అన్ని గ్రామాలకు వేశారు. కాని కొండాపురం మరియు చెర్లోపాలెం గ్రామాలకు వెళ్ళే దారి లో రోడ్ వెయ్యలేదని గ్రామస్తులు అంటున్నారు రోడ్ సైడ్ గోతులు సొరంగాలు ఉన్నాయని గ్రామాల్లోకి వెళ్ళే స్కూల్ బస్‌లు మోటార్ సైకిల్‌లు స్లిప్ అయ్యి గోతులలో పడిపోతున్నారని ఈ మధ్య కాలంలో రెండు సార్లు ప్రమా దాలు జరిగాయని గ్రామస్తులు అంటున్నారు.హైవే అధికారుల దృష్టి కి అనేక సార్లు తీసుకెళ్లిన కూడా వారు పట్టించుకోవడం లేదన్నారు.సోమవారం కొండాపురం గ్రామస్థులు కందుకూరు సబ్ కలెక్టర్, ఆఫీసులో అర్జీ ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పటికైనా సంబందిత అధికారులు కొండాపురం, చెర్లోపాలెం గ్రామాలకు రోడ్డు వేయాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో సంగా మాధవ యాదవ్,సంగా నరసింహారావు ,మొక్కా మహేష్, నక్కా మురళి,సంగా వాసు, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ముదివర్తి పాళెం కాజ్ వేను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి

**విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:** ముదివర్తి పాళెంకాజ్ వే నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇందుకూరు పేట మండ లం ముదివర్తి పాళెం కాజ్ వే నిర్మాణ పనులను ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. నిర్మాణ పనుల పురోగతి గురించి అధికారులుకాంట్రాక్టర్తోఆమె మాట్లాడారు. ఇంజినీరింగ్ సిబ్బంది పర్యేక్షణలో కాజ్ వే నిర్మాణ పనులు చేయవలసిందిగా కాంట్రాక్టర్‌కు సూచించారు. ఎప్పటికప్పుడు నాణ్యతా ప్రమాణాల పర్యేక్షిస్తూ త్వరితగతిని కాజ్ వే నిర్మాణ పూర్తయ్యేలా చూడాలని ఇరిగేషన్ ఇంజనీర్లులను ఆమె కోరారు.

## పంచాయతీ కార్యదర్శిపై కలెక్టర్‌కు ఫిర్యాదు

**విశాలాంధ్ర-బిట్రగుంట:** బోగోలుమేజర్ పంచాయతీకార్యదర్శిఅబ్దుల్ జహీర్ ఇంటిపన్ను విషయమై రూ.12వేలు వసూలుచేసి కేవలం రూ.1423 మాత్రమే రసీదు ఇచ్చాడనిబోగోలు కుమ్మరవీధికి చెందినదుగ్గిరాలరోజ్ మేరీ నెల్లూరుప్రజావిజ్ఞప్తుల దినంలోసోమవారం కలెక్టరుకు ఫిర్యాదుచేసింది. పంచాయతీలోఅనేకమందిదగ్గర ఇలాంటి అక్రమవసూళ్లకుపాల్పడుతున్నారని, అతనిపైతక్షణ చర్యలుతీసు కోవా లని కోరారు. మార్చినెల15వతేదీ ఇంటిపన్నుకై పదివేల రూపాయలు కార్యదర్శికి నగదు చెల్లించానని, అతను దగ్గర సహాయకుడిగా పని చేస్తున్న మనోహర్ అనేవ్యక్తికి రూ.2000లు ఫోన్ పేద్వారా చెల్లిం చానని తెలిపింది. ఈవిషయమై విచారణజరపాలని కావలి డివిజన్ పంచాయితీఅధికారిని కలెక్టర్ ఆదేశించారు.

## గిరిజనుల సమస్యల పరిష్కారానికి కృషి

**విశాలాంధ్ర-ముత్తుకూరు :** సర్వేపల్లి నియోజకవర్గంలోని గిరిజనుల సమస్యలను పరి ష్కరించేందుకు స్థానిక శాసన సభ్యులు స్థానిక శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సహకారంతో కృషి చేస్తానని జనసేన సర్వేపల్లి నియోజకవర్గ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు తెలిపారు. సోమ వారం తో టపల్లి గూడూరు మండలంలోని, కోడూరు బీచ్ వద్ద ఉన్న గిరిజనులను వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోడూరు బీచ్ పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న గిరిజనుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొత్తకోడూరు బీచ్‌కి అనుకొని ఉన్న గిరిజనుల సమస్యలను అడిగి తెలుసుకుంటున్న వాటిని కూడా త్వరితగతన పరిష్కరిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు గుమినేని వాణి భవాని నాయుడు, తోటపల్లి గూడూరు మండల అధ్యక్షుడు అంకెమ సందీప్, వెంకటాచల మండల కార్యదర్శి సందురూ శ్రీహరి టిపి గూడూరు మండల నాయకులు శ్రావణ్, విజయ్, రావుల సాయి,తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఉచిత మెడికల్ క్యాంపు

**విశాలాంధ్ర-కావలి :**రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం ఆధ్వ ర్యంలో ప్రపంచ ఆరోగ్య దినో త్సవం సందర్భంగా ఉచిత మెడి కల్ క్యాంపు నిర్వహించారు. అపోలో హాస్పిటల్ డాక్టర్లు గుండె, మూత్రపిండ,జీర్ణకోశ సంబంధిత డాక్టర్లు షర్మిలి నౌషీన్, మస్తాన్ వలి, సతీష్ పగడాల పరీక్షలు జరిపారు.డా.ప్రభాకరనాయుడు సమన్వయంతో క్యాంపు నిర్వహించారు. రక్తగ్రూపు, బరువు, ఎత్తు,బి.పి, షుగరు,ఈ.సి.జి తదితర పరీక్షలు నిర్వహించారు.మందులు పంపిణీ చేయబడినవి.పెన్షనర్లతో సహా సుమారు 150మంది పరీక్షలు చేయిం చుకొన్నారు.కార్యక్రమంలో అధ్యక్షుడు ఆకుల రమణయ్య,సహాధ్యక్షుడు రవికుమార్, కార్యదర్శి జలజనాభయ్య,ట్రెజరర్ యేపూరు వెంకయ్య, వై.వి.నాగేశ్వరావు తదితర కార్యవర్గ సభ్యులు సేవలందించారు

## అంబేద్కర్ జయంతి స్మృతులలో దమ్మచక్ర ఫౌండేషన్

**విశాలాంధ్ర-కందుకూరు రూరల్ :** బహుజనోద్యమనేత స్వర్గీయ కట్టా. వెంకటనారాయణ స్మృతులలో ధర్మపత్ని కట్టా వెంకట సుచరిత ఉద్యమ స్ఫూర్తి తో నడుస్తున్న నివాళు ల కార్యక్రమంలలో7వ రోజు దమ్మచక్ర ఫౌండేషన్ కందుకూరు ఆధ్వర్యంలో అంబేద్కర్‌కు నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలోగాండ్ల హరిప్రసాద్ గేరా చిరంజీవి గేరా మనోహర్ రేనమాల అయ్యన్న పొనుగోటి ప్రభాకర్‌బోట్లగుంట శ్రీనివాసులు మెడబలిమి పుష్ప రాజ్ మెండా వినోద్ షేక్ రహీమ్ లుపాల్గొని విశ్వజ్ఞాన సూర్యుడు డాక్టర్ .బి.ఆర్. అంబేద్కర్ కి ఘన నివాళులర్పించారుఏ . ఏ.డి.అసోసియేషన్ ఉపాధ్యక్షులు సి హెచ్. కోటేశ్వరరావు,జాషువా సాహిత్య సాంస్కృతిక సంస్థ అధ్యక్షులు ముప్పవరపు కిషోర్ లు పాల్గొన్నారు.

## మౌలిక వసతులు కల్పించండి

**విశాలాంధ్ర- నెల్లూరు(కలెక్టరేట్) :** నెల్లూరు పరిధిలోని కనుపర్తిపాడు అంబేద్కర్ కాలనీలో సీసీ రోడ్లు డ్రైనేజీ విద్యుత్ తాగునీటి సౌకర్యాలు కల్పిం చాలని నగరపాలక సంస్థ కమిషనర్ సంస్థ సూర్యతేజకు బహుజన ప్రజా సంఘం అధ్యక్షులు ఈర్ల వెంకట రమణయ్య వినతి పత్రం సమర్పిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మౌలిక వసతులు లేక పోవడంతో ఈ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నార న్నారు రాబోయే జ్యోతిరావు పూలే అంబేద్కర్ జయంతుల సందర్భంగా పాఠశాలలో మహనీయుల జీవిత చరిత్రను విద్యార్థులకు బోధించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది గంజి నరేష్ కాపు నాయకుడు తంద్రి శెట్టి కొండలరావు బహుజన సీనియర్ నాయకుడు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు

## అంత్యక్రియలకు అర్ధిక సహాయం

**విశాలాంధ్ర-రాపూరు:**మండలంలోని గోనుపల్లి బొంతల సంగంలో మృతి చెందిన ఇండ్ల అడివయ్య కుటుంబ సభ్యులను పరా మర్శించి. అంత్య క్రియలకు వారి కుటుంబ సభ్యులకు గోనుపల్లి టీడీపీ నాయకులు ఈగ రాజారెడ్డి రూ.5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జి వడ్లపల్లి సింహాద్రి, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## తహసిల్దార్‌ను కలిసిన టిడిపి అధ్యక్షులు పల్లం రెడ్డి

**విశాలాంధ్ర-ముత్తుకూరు :** మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లం రెడ్డి రామ్మో హన్ రెడ్డి సోమవారం తాసి ల్దార్ కార్యాలయంలో తాసి ల్దార్ స్వప్నను మర్యాదపూర్వ కంగా కలిశారు. గత ప్రభుత్వం చేసిన రి సర్వే కారణంగా మండలంలో రెవెన్యూ సమస్యలు ఉన్నాయని అందువల్ల వాటిని క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని ఆయన కోరారు. అలాగే ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలకు అవసరమైనటువంటి సర్టిఫికెట్లను సాధ్యమైనంత త్వరగా అర్హులైన వారికి ఇవ్వాలని ఆయన కోరారు. అలాగే ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకొని రావాలని తాసిల్దార్ పల్లం రెడ్డి రామ్మోహన్ రెడ్డినీ కోరింది. ఈ కార్యక్రమంలో పంటపాలెం టిడిపి నాయకులు పల్లం రెడ్డి శ్రీధర్ రెడ్డి, శ్యాం ప్రసాద్ రెడ్డిలు పాల్గొన్నారు.

## రేపు క్రైస్తవుల శాంతియుత ర్యాలీ

**విశాలాంధ్ర నెల్లూరుటౌన్ :** పాస్టర్ ప్రవీణ్ పగడాల అను మానాస్పద మృతి ఎంతో మందిని కల్చివేసిందనీ అందుకు గాను ఈనెల 9వ తేదీన శాంతియుత ర్యాలీ నిర్వహిస్తున్నామని ఈ ర్యాలీకి నెల్లూరు జిల్లాలోని అన్ని క్రైస్తవ సంఘాలు, ప్రజాస్వామ్యవాదులు హిందు వులు,ముస్లిం సోదరులు అందరూ పాల్గొనీ ఐక్యత చాటాలని క్రైస్తవ నాయకులు,పాస్టర్లు కోరారు.అంతే కాకుండా సోషల్ మీడియాలో మత విద్వేషాలు రెచ్చగొట్టే వారెవరైనా సరే వారిపై చట్టపరమైన చర్యలను తీసుకోవాలని ఈనెల 9వ తేదీ 9 గంటలకు ఏబీఎం కాంపౌండ్ నుండి విఆర్సి అంబేద్కర్ బొమ్మ మీదుగా కలెక్టరేట్ వరకు శాంతియుత ర్యాలీ జరుగును. కావున పై కార్యక్రమానికి అందరూ తప్పకుండా రావాలని కోరారు.క్రైస్తవ నాయకులు పాస్టర్లు కోరారు.

## సంతనూతలపాడు ఎమ్మెల్యేని మర్యాదపూర్వకంగా కలిసిన మోషే

**విశాలాంధ్ర-కందుకూరు రూరల్:** సంతనూతలపాడు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు బిఎన్ విజయ్ కుమార్‌ను ఒంగోలు నగరంలోని ముంగ మూరు రోడ్డులో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించినట్లు నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే ఒక ప్రకటనలో తెలిపారు.

# పదవులకు వన్నె తెచ్చేలా బుచ్చిరెడ్డి పాళెం అభివృద్ధికి కృషి చేయండి -ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి

**విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:** ప్రజలతో మమేకమై ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని బుచ్చిరెడ్డి పాళెం వైస్ ఛైర్మన్లను కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కోరారు. బుచ్చిరెడ్డి పాళెం నగర పంచాతీ వైస్ ఛైర్మన్లుగా ఎన్నికైన యరటపల్లి శివకుమార్ రెడ్డి, పఠాన్ నస్రీన్ ఖాన్ ల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిధిగా విచ్చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ పాలన అనేది ప్రజలకు దగ్గరగా ఉండే స్థానిక పరిపాలనా అని పారిశుధ్యం ప్రజారోగ్యం,రోడ్లు,తాగునీరు తదితర మౌలిక వసతుల పై దృష్టి సారించాలని వైస్ ఛైర్మన్లకు హితోపదేశం చేశారు. అధికారులను సహచర సభ్యులను సమన్వయం చేసుకుంటూ ప్రజలకు అందుబాటులో వుండాలని సూచించారు. వైస్ ఛైర్మెన్లుగా పదవులకు వన్నె తెచ్చేలా బుచ్చిరెడ్డి పాళెం పట్టణ అభివృద్ధికి పాటుపడాలని వారికీ సూచనలు చేశారు.

# కలెక్టరేట్‌లో చలివేంద్రాన్ని ప్రారంభించిన కలెక్టర్

**విశాలాంధ్ర -నెల్లూరు(కలెక్టరేట్) :** కలెక్టర్ కార్యాలయంలోని డిఆర్డిఏ కార్యాలయం వద్ద సోమవారం కలెక్టర్ ఆనంద్ చలివేంద్రం ప్రారంభించారు. డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆధ్వర్యంలో ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివేసవికాలంలో ప్రజలకు దాహం అవసరం అయితుందన్నారు. ప్రజలు వేసవి నుంచి తట్టుకునేందుకు తగినంత నీరు శరీరంలో ఉండాలన్నారు. రోజుకు మూడు నాలుగు లీటర్ల వరకు మనిషి తీసుకుంటే వేసవి తాపం నుంచి రక్షణ పొందవచ్చు అని నిపుణులు తెలుపుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ఆఫీస్ డిఆర్డిఏ ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# విభిన్న ప్రతిభావంతులకుఉద్యోగ నియామక పత్రాలు : కలెక్టర్

**విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు :** విభిన్న ప్రతిభావంతులకు జిల్లా కలెక్టర్ ఆనంద్ ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. సోమవారం కలెక్టరేట్లోని ఎస్ ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 2022-23 సంవత్సరానికి సంబంధించి జారీ చేసిన ప్రత్యేక నోటిఫికేషన్ ద్వారా ఎంపికైన విభిన్న ప్రతిభవంతులకు కలెక్టర్ నియామక పత్రాలను అందజేశారు. అంధులు, బధిరులు, శారీరక వైకల్య విభాగాల్లో లైబ్రరీ అసిస్టెంట్, టెక్నికల్ విభాగం నందు టైపిస్ట్, కామాటి, ఫిట్టర్ కూలి, పీహెచ్ వర్కర్‌కు ఆరు పోస్టులకు ఎంపికైన దివ్యాంగులకు నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ శాఖ సహాయ సంచాలకులు మహమ్మద్ అయూబ్ పాల్గొన్నారు.

## జాప్యం లేకుండా ప్రజాసమస్యలు పరిష్కరించాలియి-కలెక్టర్ ఆనంద్

**విశాలాంధ్ర బ్యూరోనెల్లూరు :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలను జాప్యం లేకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో కలెక్టర్ ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టర్‌తో పాటు డిఆర్‌వో ఉదయభాస్కర్‌రావు, డ్వామా పీడీ గంగాభవాని, డిపివో శ్రీధర్‌రెడ్డి, జడ్పీ సిఇవో విద్యారమ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ సమస్యలపై ప్రజలు అందించిన అర్జీలను జాప్యం లేకుండా వెంటనే పరిష్కరించేందుకు ఆయాశాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 583 అర్జీలను ప్రజలు అందజేశారు.

# సోలార్ పవర్ వాడుదాం..పర్యావరణాన్ని రక్షిద్దాం :ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

**విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:** సోలార్ పవర్ వినియోగంలో కోవూరు నియోజకవర్గాన్ని రాష్ట్రం లోనే రోల్‌మాడల్‌గా మారుస్తామన్నారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సోమవారం ఇందుకూరు మండలలోని కుడితి పాళెంగ్రామంలో 2 కోట్ల 77 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న 33/ 11 కేవి విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి భూమిపూజ చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి వచ్చాకనియోజకవర్గంలో విద్యుత్ శాఖలో 90 కోట్లు వెచ్చించి కొత్తగా త్రీ ఫేస్ పవర్ లైన్స్, 33 కేవి లైన్స్, అదనపు ట్రాన్స్ ఫార్మర్స్ ఏర్పాట్లు లాంటి ఆధునీకరణ పనులు చేపట్టామన్నారు.రెండు విద్యుత్ సబ్ స్టేషన్లు మంజూరు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవి కుమార్‌లకు ధన్యవాదాలు తెలియచేసారు. కుడితి పాళెం గ్రామంలో సబ్ స్టేషన్ నిర్మాణం వెనుక ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహకారం దువ్వూరు కళ్యాణ్ రెడ్డి చొరవ వుందన్నారు. నిరంతర త్రీ ఫేస్ విద్యుత్ సరఫరాతో కుడితిపాలెం పరిసర ప్రాంతంలో ఇకపై అర్ధాంతరంగా పవర్ ట్రిప్ కావడం, లోవోల్టేజ్ కారణంగా మోటార్లు కాలిపోయి రైతులు నష్టపోయే పరిస్థితులు తలెత్తవున్నారు. ఈ సబ్ స్టేషన్ నిర్మాణం ఆక్వా రైతులకు ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. అధికారంలోనికి వచ్చిన పది నెలల కాలంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గుంతల రహిత రోడ్ల ఆంధ్రప్రదేశ్ గా మార్చారన్నారు. ధాన్యం అమ్మిన 24 గంటలలో రైతుల ఖాతాలలో డబ్బులు వేసి ఆదుకున్న మంత్రి నాదెండ్ల మనోహర్, జిల్లా కలెక్టర్ లకు ఆమె ధన్యవదాలు తెలియచేసారు. సాంప్రదాయ విద్యుత్ వినియోగానికి ప్రత్యామ్నాయంగా ప్రతి ఇంట్లో సోలార్ పవర్ పవర్ వినియోగించి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని పిలుపు నిచ్చారు. "ప్రధానమంత్రి సూర్యఘర్ ముఫ్త్ బిజిలి" పథకంలో భాగంగా ఎస్సి, ఎస్టీలకు సోలార్ యూనిట్లకు కేంద్ర ప్రభుత్వం 100 శాతం సబ్సిడీ ఇస్తుందన్నారు. సోలార్ విద్యత్తు ప్రోత్సాహకాల్లో భాగంగా బిసిలకు కేంద్ర ప్రభత్వం యిచ్చే 60 వేల సబ్సిడీతో పాటు రాష్ట్రం మరో ఇరవై వేలు ఇస్తుందన్నారు. సోలార్ పవర్ వినియోగంపైగ్రామాలలో చదువుకున్న యువత పెద్దలకు అవగాహన కల్పించాలన్నారు. విద్యుత్ అధికారుల పనితీరు పట్ల ఎమ్మెల్యే సంతృప్తి వ్యక్తం చేసారు. పదిహేనేళ్లుగా విద్యుత్ సదుపాయం లేని గుమ్మళ్ళదిబ్బలో వందకు పైగా స్తంబాలు వేసి యుద్ధప్రాతిపదికన విద్యుత్ కనెక్షన్స్ యిచ్చిన ట్రాన్స్కో సిబ్బందిని అభినందించారు.రెండు నెలల్లో సబ్ స్టేషన్ నిర్మాణాన్ని పూర్తి చేయాలని అధికారు లను, కాంట్రాక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో ఎపి ట్రాన్స్కో ఎస్ఇ విజయన్, డిఇ రమేష్ చౌదరి, ఇందుకూరుపేట టిడిపి అధ్యక్షులు వీరేంద్ర నాయుడు, టిడిపి నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, బెజవాడ వంశీకృష్ణా రెడ్డి, మల్లికార్జున, చెంచుకిషోర్ యాదవ్, స్థానిక నాయకులు అప్పాని శ్రీనివాసులు,పి ఎల్ రావు, ఇంతియాజ్ జనసేన నాయకులు గుడి హరికుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య దినోత్సవ ర్యాలీ

**విశాలాంధ్ర -కలువాయి :** ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా కలువాయిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్ ఎం విజయలక్ష్మి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డబ్ల్యూహెచ్ఓ స్థాపనకు గుర్తుగాఆరోగ్య దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు.ఈ కార్యక్రమంలో, సూపర్వైజర్ రఘురామయ్య,ల్యాబ్ అసిస్టెంట్ శ్రీనివాసులు, రవీందర్ రెడ్డి, మరియు ఆరోగ్యకేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యలపై గళం విప్పిన రైల్వేకార్మికులు

**విశాలాంధ్ర-బిట్రగుంట:** విజయవాడరైల్వేడివిజన్ పరిధిలోని బిట్రగుంట లాబీవద్ద సోమవారంసౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులు ఎదుర్కొంటున్న పలుసమస్యలపై ఉద్యోగులుగళం విప్పారు.ఈ సందర్భంగా మజ్దూర్ యూనియన్ బిట్రగుంటబ్రాంచ్ చైర్మన్ మద్ది బోయినవెంకటశేఖర్ మాట్లాడుతూ,రైల్వేలోపనిచేస్తున్న రన్నింగ్ స్టాఫ్ కార్మికులుఅనేకసమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పి.వి.ఆర్ బాబు, ఆర్.వి.నరసయ్య,రవి, రాజేష్ కాలేషా,తదితరులుపాల్గొన్నారు.

## గ్రీవెన్స్ డేకి రెండు అర్జీలు

**విశాలాంధ్ర-జలదంకి :** జలదంకి తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన గ్రీవెన్స్ డే కి రెండు అర్జీలు వచ్చినట్లు తాసిల్దార్ ప్రమీల తెలిపారు. బ్రాహ్మణక్రాక పంచాయతీ పరిధిలోని బి కే అగ్రహారం గ్రామ కొనారెడ్డి గుంట సర్వే చేయాలని విజ్ఞప్తి చేస్తూ ఒక అర్జీ,పొలం విషయమై రైతు నుంచీ ఒక అర్జీ రైతు నుంచి వచ్చాయన్నారు. ఈ అర్జీలను త్వరితగతిన పరిష్కరిస్తామని తాసిల్దార్ తెలిపారు.

## పాస్టర్ అజయ్ బాబు ని అరెస్టు చేయటం అన్యాయం- రాజశేఖర్

విశాలాంధ్ర -నెల్లూరు సిటీ:పాస్టర్ అజయ్ బాబు ని అరెస్టు చేయటం అన్యాయం అని ఆంధ్రప్రదేశ్ పాస్టర్స్ ఫెడరేషన్ నెల్లూరు జిల్లా అధ్యక్షులురేవా డాక్టర్ రాజశేఖర్ ప్రకటన ద్వారా తెలిపారు. నిజాలు పరీక్షించకుండా అన్న అక్రమంగా అజయ్ బాబును అరెస్ట్ చేయడం సరికాదని తక్షణమే అజయ్ బాబును దేశరత్తుగా విడుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ పాస్టర్స్ ఫెడరేషన్ నెల్లూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ రాజశేఖర్ దాసరి ఓ ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఎస్సీ వర్గీకరణ ఆపండి :మాల ఐక్యవేదిక

**విశాలాంధ్ర- నెల్లూరు (కలెక్టరేట్) :** రాజ్యాంగ విరుద్ధమైన ఎస్.సి. వర్గీకరణను నిలుపుదల చేయాలని మాల ఐక్యవేదిక ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది. ఎస్.సి వర్గీకరణ అనే విషయం ఆర్టికల్ 341ను సవరించకుండా పార్లమెంట్లో చట్టం చేయకుండ రాష్ట్రంలో అమలు చేయటం న్యాయబద్ధమైనది కాదు అని వారు తెలిపారు.సోమవారం కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మాల ఐక్యవేదిక సభ్యులు పాల్గొన్నారు. తప్పెట్లు ఆటపాటలతో అలరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్.సి వర్గీకరణను తక్షణమే నిలుపుదల చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరారురాజ్యాంగ విరుద్ధమైన ఎస్.సి వర్గీకరణను వెంటనే నిలుపుదల చేయాలిఅని ఎస్.సి రిజర్వేషన్ శాతాన్ని పెరిగిన ఎస్.సి జనాభా ప్రకారం పెంచాలి. ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలి. హిందూ దేవాలయాల్లో అర్చకులుగా అన్నీ వర్గాలకు రిజర్వేన్లు కల్పించాలి. నెల్లూరు నందు అంబేద్కర్ పార్కుకు 20 ఎకరాలు కేటాయించాలి. కరెన్సీ నోట్లపై అంబేద్కర్ బొమ్మను ముద్రించాలి. చంబన్, బుడగజంగం బొగస్ కులాలను ఎస్.సి జాబితా నుండి తొలగించాలి.ఐక్యవేదిక సభ్యులు ర్యాలీగా వచ్చి కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు.

## వెలుగు శాఖలో అవినీతి పరులను సస్పెండ్ చెయ్యాలి -గద్దల మునయ్య

**విశాలాంధ్ర-రాపూరు:** రాపూరు వెలుగు శాఖలో అవినీతికి పాల్పడిన సిబ్బందిని సస్పెండ్ చెయ్యాలని ఏపి ప్రజాసంఘాల ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు గద్దల మునెయ్య పిజిఆర్ఎస్‌లో ఫిర్యాదు చేసారు. మండలంలో వెలుగు నిధులు కోటి 41 లక్ష స్వాహా చేసిన 7 గురు సిబ్బందిపై చట్టపర చర్యలు తీసుకోవాలన్నారు. ఈ మేరకు సోమవారం ఏపీ ప్రజా సంఘాల ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు గద్దల మునెయ్య ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్‌లో పిజిఆర్ఎస్‌లో ఫిర్యాదు చేశారు.ఈ కార్యక్రమంలో ఏపీ ప్రజా సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దక్కా చిరంజీ వి, జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

## కౌలు రైతులవి ఆదాయం లేని బ్రతుకులు : మిడతల రమేష్

**విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:** కౌలు రైతులకు ఎకరానికి మూడు వేల రూపాయలు ఆర్థిక ప్రోత్సాహం అందించాలని నెల్లూరు పౌర సరఫరాల సంస్థ ఏడీఎంకు బిజెపి నమామి గంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్ విజ్ఞప్తి చేశారు. నెల్లూరు జిల్లా వ్యవసాయ రంగంలో 50 శాతం కు పైగా కౌలు రైతులు మీదే ఆధారపడిఉంది. ఒక ఎకరాకు సుమారు 20000 భూమి హక్కు దారుడికి చెల్లించాలన్నారు. నెల్లూరు జిల్లాలో వాగులు పోరంబోకులు ప్రభుత్వ భూములలో లక్ష ఎకరాలలో వరి సాగు చేశారు. ఈ కార్యక్రమంలో నరాల సుబ్బారెడ్డి.సుధాకర్. అల్లి రవి కుమార్ యాదవ్. పల్నాటి సూర్య నారాయణ.పి ఆదినారాయణ. సుధీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యమే మహా భాగ్యం : అవగాహన కల్పించిన మెడికవర్ వైద్యులు

**విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:** అన్నింటికంటే ఆరోగ్యమే ముఖ్యమని, ఎవ్వరైనా ఉన్నత శిఖరాలు అధిరోహించాలంటే ఆరోగ్యంగా ఉంటేనే అది సాధ్యపడుతుందని నెల్లూరు మెడికవర్ హాస్పిటల్ అన్నీ విభాగాల సీనియర్ వైద్యులు పేర్కొన్నారు. సోమవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మెడికవర్ లో వారు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ విభాగాల వైద్యులు ఆరోగ్య అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. నేటి ఆధునిక యుగంలో అందుబాటులో ఉన్న ఆధునిక సౌకర్యాలు, సాధనాలు కూడా మనిషి ఆరోగ్యానికి ఆటంకంగా నిలుస్తున్నాయని అన్నారు. సహజ సిద్ధమైన జీవన శైలిని అవలంబిస్తే మనిషి ఎలాంటి అనారోగ్యాలకు గురి కాకుండా ఉంటారన్నారు. తెల్లవారు జామున నిద్ర లేవడం, వ్యాయామం చేయడం, రాత్రి పూట త్వరగ నిద్రించడం, ప్రకృతిని ఆశ్వాదిస్తూ పనులు చేయడం వల్ల ఆరోగ్యంగా ఉంటారన్నారు. అలాగే సహజ సిద్ధంగా పండించే కూరగాయలు, పండ్లు, తృణ ధాన్యాలు, స్వచ్ఛమైన మంచినీటి త్రాగడం లాంటివి తాగాలని చెప్పారు. ఫాస్ట్ ఫుడ్స్, జంక్ ఫుడ్స్, బేకరీలో తయారయ్యే వాటికి దూరంగా ఉండాలని హెచ్చరిం చారు. వీటి కారణంగా మనిషిపై ఒత్తిడి పెరుగుతుందని తద్వారా డయాబెటిస్, అధిక రక్తపోటు, గుండె జబ్బులు, ఊబకాయం లాంటి రోగాలు వ్యాపించే అవ కాశం ఉందని వైద్యులు తెలియజేశారు. వ్యాయామం చేయడం ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా చేసుకోవాలని, ఏడాదికి ఒక సారి ఫుల్ హెల్త్ చెకప్ చేయించుకోవాలని సూచించారు. నెల్లూరు మెడికవర్ హాస్పిటల్ లో అతి తక్కువ ఫీజులతోనే ఫుల్ బాడీ హెల్త్ చెకప్ చేస్తున్నట్లు ఈ అవకాశాన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వైద్యులు పిలుపునిచ్చారు.